


తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 08 - సెప్టెంబర్ - 2025



# యూరియా గురించి ఆందోళన చెందకండి : డి.ఎల్.డి.ఓ

**మామిడికుదురు , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

మండలంలోని మామిడికుదురు,మాకనపాలెం గ్రామాల్లో వ్యవసాయశాఖ,రెవెన్యూశాఖల సంయుక్త ఆధ్వర్యంలో యూరియా లభ్యత,యూరియా వాడడం గురించి ఆదివారం రైతులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మండల ప్రత్యేక అధికారి,డి.ఎల్ డి.ఓ.జిత్తుగ వేణుగోపాల్ మాట్లాడుతూ యూరియా లభ్యత గురించి అవగాహన కల్పించారు.రైతులు ఎటువంటి ఆందోళన చెందనవసరం లేదని తెలిపారు. ఆదివారం సాయంత్రం కల్లా 600 మెట్రిక్ టన్నుల యూరియా జిల్లాలోని వివిధ మండలాలకు పంపించడం జరుగుతుందన్నారు.మరో 4-5 రోజుల్లో 450 మెట్రిక్ టన్నులు జిల్లాకు రావడం జరుగుతుందని రైతులు ఆందోళన చెంద వలసిన అవసరం లేదన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎన్.వివి సత్యనారాయణ మాట్లాడుతూ మామిడికుదురు మండలానికి ఈరోజు 20 మెట్రిక్ టన్నులు యూరియా,సోమవారం 30 మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరుగుతుందని తెలిపారు.వచ్చిన వెంటనే రైతులకు పంపిణీ చేస్తామన్నారు.

ఈ గ్రామసభలో నానో యూరియా వాడకం పై అవగాహన కల్పించారు. యూరియాకు ప్రత్యామ్నాయంగా ప్రకృతి వ్యవసాయానికి సంబంధించి ఘనజీవామృతం,ద్రవ జీవామృతం తయారీ వాడే విధానం గురించి రైతులకు డెమో చేసి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మామిడికుదురు డిప్యూటీ తహశీల్దార్ శరణ్య ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఇబ్రాహీం గ్రామ రెవెన్యూ అధికారులు



శ్రీనివాస్,త్రిమూర్తులు, శ్రీరాములు, గ్రామ వ్యవసాయ శాఖ సహాయకులు బి.శేఖర్, బి.బాబాయ్,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది కుడిపూడి జానకి, రైతులు మద్దాల ప్రభాకర్, మద్దాల తమన్న,చెల్లింగి నాగరాజు, నైనాల శ్రీ రంగనాథం ,గోకవరపు సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# విజయ బేతాళ స్వామి వాహన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలి



**అంబాజీపేట , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

అంబాజీపేట పెదవీధి శివారు శ్రీరామ్ నగర్ లో వేంచేసియున్న శ్రీ విజయ భేతాల స్వామి వాహన మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించాలని సంఘ అధ్యక్షులు దొమ్మేటి వెంకట రామారావు, ఉత్సవ కమిటీ చైర్మన్ శీలం సత్య అర్జున మోహన రావు,సంఘ సభ్యులు తెలిపారు.విజయదశమిని పురస్కరించుకొని అంబాజీపేట,మాచవరం శ్రీ అభ్యుదయ శెట్టిబలిజ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో అక్టోబర్ 8న శ్రీ విజయ బేతాళ స్వామి వారి వాహన ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వారు తెలిపారు.అంబాజీపేట సంఘ కళ్యాణ మండపం భవనంలో 13 శెట్టిబలిజ పాలాలకు చెందిన సంఘాల సమావేశం సంఘం కార్యదర్శి మట్టపర్తి రాము అధ్యక్షతన ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ ఈ నెల 22న బేతాళ స్వామి వారి కళశ స్థాపన జరుగుతుందన్నారు. ఉదయం 7 గంటలకు మాచవరం రామ్ ఫూట్ కౌశిక నుండి శ్రీ విజయభేతాళస్వామి కలశను మేళతాళాలతో ఊరేగింపుగా తీసుకుని స్థానిక పెద్ద వీధి శివారులో ఉన్న శ్రీ విజయ బేతాళ స్వామి ఆలయం వద్ద స్థాపన చేస్తామన్నారు. కలశ స్థాపనకు యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శాంతియుత వాతావరణంలో విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, ఉపాధ్యాక్షుడు దొమ్మేటి శ్యామ్, గౌరవ అధ్యక్షులు బొంతు పెదబాబు, ట్రెజరర్ గుత్తుల పండు, జాయింట్ సెక్రటరీ మట్టపర్తి సత్యనారాయణ, మట్టపర్తి సోమేశ్వరరావు,విత్తనాల ఇంద్రశేఖర్, దొమ్మేటి సత్యమోహన్, మట్టపర్తి సోమేశ్వరరావు, దొమ్మేటి సాయికృష్ణ, వానంశెట్టి శ్రీను తదతరులు పాల్గొన్నారు.

# హుస్సేని ఎడ్యుకేషన్ సేవలు అభినందనీయం

**మామిడికుదురు , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

హుస్సేని ఎడ్యుకేషన్ అసోసియేషన్ వారు పేద విద్యార్థులకు చేస్తున్న సేవలు అభినందనీయమని పలువురు వక్తలు పేర్కొన్నారు.అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం 25 మంది పేద విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలతో పాటు 100 మందికి నోట్స్ పుస్తకాలు,విద్యా సమాగ్రిని అందించారు. మామిడికుదురులో జరిగిన సమావేశంలో విశ్రాంత ఎండిఓ మీర్జా ఖాదం హుస్సేన్ ముఖ్య అతిధిగా పాల్గొని ప్రసంగించారు.ఆయన మాట్లాడుతూ 53 సంవత్సరాల నుండి ఈ అసోసియేషన్ విద్యాభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు.పదవ తరగతిలో 500 మార్కులు దాటిన వారితో పాటు ఇంటర్ లో 900 మార్కులు దాటిన విద్యార్థులకు స్వర్గీయ తఖీ హైదర్ కాషానీ




స్మారకార్థం రిజ్వానుల్ హసన్ మెమంటోలు అందించారు.2025 డిఎస్సీ లో ఉపాధ్యాయులుగా అర్హత సాధించిన ముస్లిం విద్యార్థులను ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ ఆగా హుస్సేన్, కర్రార్, సర్కిల్ ఫఖర్ సాహెబ్, కల్బ్ ఆబేద్ మాజిం ద్రాణి,అలీ అక్తర్,ఆబేద్ అలీ, ఇలియాస్ హుస్సేన్, ఎంకె అబ్బాస్,ఎండి ఇస్మాయిల్,అతా హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాస్ దంపతులకు ఘన సన్మానం



**మామిడికుదురు , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

డా.బిఆర్ అంబేద్కర్ అంతర్జాతీయ అవార్డు అందుకున్న మండలంలోనిఈదరాడ గ్రామానికి చెందిన నల్లి శ్రీనివాస్ దంపతులకు ఆదివారం ఘన సన్మానం జరిగింది. ఈసందర్భంగా న్యాయవాది సరెళ్ల ఆనందశాస్త్రి అధ్యక్షతన జరిగిన సమావేశంలో టొలాసో మెక్సికో యూనివర్సిటీ (అమెరికా)కో ఆర్డినేటర్ కె.శంకర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మరో అతిధి మాజీ ఎమ్మెల్యే పాముల రాజేశ్వరీదేవి మాట్లాడుతూ నల్లి శ్రీనివాస్ ఎన్నో సామాజిక అంశాలపై తిరుగులేని పోరాటాలు చేశారని ఆయన చేసిన పోరాటల ఫలితమే ఈరోజు అంతర్జాతీయ అవార్డు లభించిందన్నారు. పలువురు వక్తలు మాట్లాడుతూ నల్లి శ్రీనివాస్ సామాజిక అంశాలపై రాజీలేని పోరాటాలు చేసి ఎంతో మందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాది బత్తుల రాము, గాయకులు దేవేందర్, నూటుకుర్తి సత్యనారాయణ,బొంతు మణిరాజ్,కలిగితి పల్లంరాజు, బత్తుల జనార్ధన్,మట్టా సత్తిబాబు,చింతా లక్ష్మి అధిక సంఖ్యలో అభిమానులు పాల్గొన్నారు.

# సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా వాడపల్లి ఆలయం మూసివేత

**ఆత్రేయపురం,సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త )**

కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని సంపూర్ణ చంద్ర గ్రహణం కారణంగా ఆదివారం మధ్యాహ్నం 1గంటకు ఆలయ అర్చకులు మూసివేశారు. తిరిగి సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం 7 గంటలకు స్వామివారి ఆలయాన్ని తెరవనున్నారు. భక్తులందరూ ఈ అంశాన్ని గ్రహించాలని ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధరరావు, అర్చకులు తెలియజేశారు. అలాగే ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు ఐదు బుధవారాలు ఐదు ప్రదక్షిణలు స్వామిగా విరాజిల్లు తున్న ర్యాలి శ్రీ జగన్మోహిని కేశవ స్వామిస్వామి, గోపాల స్వామి వారి ఆలయం ఆదివారం సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మధ్యాహ్నం 1గంటకు ఆలయ



అర్చకులు మూసివేశారు. తిరిగి సంప్రోక్షణ అనంతరం సోమవారం ఉదయం 7 గంటలకు స్వామివారి ఆలయాన్ని తెరవనున్నారు. ఈ అంశాన్ని భక్తులందరూ గ్రహించాలని ఆలయ కార్యనిర్వాహణాధికారి భాగవతుల వెంకటరమణ మూర్తి, అర్చకులు తెలియజేశారు

# ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ల పరీక్షలను తనిఖీ చేసిన ఆర్డీవో



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్లు, ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్లు పరీక్షను కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు,కాకినాడ అర్బన్ తహశీల్దార్ వి.జితేంద్ర ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కాకినాడలోని పాలిటెక్నిక్ కళాశాల, ఐడియల్ ఇంజనీరింగ్ కళాశాల, ఆశ్రమ పాఠశాలలో ఆదివారం ఉదయం పూట జరిగిన ఫారెస్ట్ ఆఫీసర్ల పరీక్ష నిర్వహణను ఆయన తనిఖీ చేశారు. అభ్యర్థుల హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు.

# కోనసీమలో మాల,మాదిగల మధ్య వైషమ్యాలు కలిగిస్తున్నారు

**- వైసీపీలోని దండోరా నాయకులు వాస్తవాలు గ్రహించాలి**
**- ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించం**

**అంబాజీపేట, ( పి.గన్నవరం ) , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

ప్రశాంతంగా జీవించే కోనసీమ ప్రాంతంలో మాల,మాదిగ మధ్య వైషమ్యాలు సృష్టించేందుకు వైసీపీలోని కొంతమంది దండోరా నాయకులు ప్రయత్నిస్తున్నారని తెలుగుదేశం పార్టీ హెచ్ఆర్టి సభ్యులు నేదునూరి వీర్రాజు, మల్లవరపు వెంకన్న, మంద గాంధీ, కొమ్మర లక్ష్మణరావు, నేదునూరి పెద్దిరాజు, దిగుమర్తి చిట్టిబాబులు ఆరోపించారు. పి గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కూటమి దండోరా నాయకులు విలేకరుల సమావేశంను ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ఈ నెల 4న మామిడికుదురు మండలం జగ్గన్నపేటలో ఆర్టీసీ బస్సును క్రాస్ చేసి వస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ కారుకు ఎదురుగా వచ్చిన ఆటో డ్రైవర్ను ఆటో పక్కకు పెట్టమన్న ఎమ్మెల్యే కారు డ్రైవర్ను దూషించాడన్నారు. ఎమ్మెల్యే కారుకు అడ్డు తొలగమని గన్మెన్ ఆటోడ్రైవర్ కు చెప్పడంతో ఎమ్మెల్యే అయితే నాకేంటి.. నేను అడ్డు తప్పుకోను.. అంటూ కేకలు వేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సర్ది చెప్పేందుకు ప్రయత్నించారన్నారు. దీంతో ఎమ్మెల్యే గన్మెన్ ఆటో డ్రైవర్ చర్యలపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆటో డ్రైవర్ ఇంటికి వెళ్లారన్నారు. దీంతో కూటమి సానుభూతిపరుడు నేదునూరి రాజేష్ ఎమ్మెల్యే కు ఫోన్ చేసి ఆటో డ్రైవర్ మా అన్నయ్య అని, మీపై కేకలు వేయడంతో అతను బాధపడుతున్నాడని, అతనిని మీ కార్యాలయానికి తీసుకొచ్చి క్షమాపణ చెప్పిస్తానని తెలిపాడన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి అతని సోదరుడిని తీసుకొచ్చిన రాజేష్ కన్నీళ్ళ పర్యంతమవుతూ ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పించేందుకు ప్రయత్నించడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ వారించి క్షమాపణ అవసరం లేదు, రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎవరు ఏమిటో తెలుసుకోవాలని,వేగంగా ఆటోను ఎందుకు నడపాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించి అక్కడ నుంచి పంపించి వేశారన్నారు. దానికి సాక్ష్యం మేమేనన్నారు.అది జరిగిన రెండు రోజులకు వైసీపీలోని కొందరు దండోరా నాయకులతో కలిసి సోషల్ మీడియాలో ఎమ్మెల్యే గిడ్డి పై దుశ్ప్రచారం మొదలుపెట్టారని ఆరోపించారు. కుల,మత పార్టీలకు అతీతంగా అందరికీ సమన్యాయం చేస్తున్న ఎమ్మెల్యే పై అసత్య ఆరోపణలు చేయడం వైసీపీలోని దండోరా నాయకులకు తగదన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి తీసుకువెళ్లి కులం పేరుతో దూషించినట్లు బెదిరించినట్లు సోషల్ మీడియాలో వస్తున్న అసత్య ప్రచారాలను తీవ్రంగా



ఖండించారు. నియోజకవర్గంలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తూ, సంక్షేమాన్ని అర్హులైన అందరికీ అందేలా కృషి చేస్తున్న ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ను విమర్శిస్తే ఉపేక్షించేది లేదని కూటమి దండోరా నాయకులు తీవ్రంగా హెచ్చరించారు.

**మాల,మాదిగ అనేందుకు కూడా ఇష్టపడను..ఎస్సీ అనే పదాన్నే ఉపయోగిస్తాను : ఎమ్మెల్యే గిడ్డి**

రాజకీయంలోకి వచ్చిన 18 నెలల కాలంలో ఏ ఒక్కరిని కులంతో దూషించడం కానీ కులం పేరు ఎత్తడం గాని జరగలేదని, నేను అనని మాటలను అన్నట్లుగా సోషల్ మీడియాలో వైసీపీ వాళ్ళు చేస్తున్న అసత్య ప్రచారానికి బాదేస్తుందని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ అన్నారు. ఈనెల 4న మామిడికుదురు మండలం జగ్గన్నపేటలో ఆర్టీసీ బస్సును తప్పించబోయి వెళ్తున్న మా కారుకు ఎదురుగా వచ్చిన ఆటో డ్రైవర్ కు దారివ్వమని మా కారు డ్రైవర్ చెప్పడంతో ఆటో డ్రైవర్ అతనిపై కేకలు వేశాడన్నారు. దీంతో గన్మెన్ కారు దిగి ఎమ్మెల్యే కారుకు అడ్డు తప్పుకోమని అనడంతో ఎమ్మెల్యే అయితే నాకేంటి.. నేను తప్పుకోనని గట్టిగా కేకలు వేయడంతో సర్ది చెప్పేందుకు ప్రయత్నించానని ఎమ్మెల్యే తెలిపారు.ఆటో డ్రైవర్ తమ్ముడు నేదునూరి రాజేష్ నాకు స్వయంగా ఫోన్ చేసి ఆటో డ్రైవర్ మా అన్నయ్య బాధపడుతున్నాడని, మీ దగ్గరికి తీసుకువచ్చి సారీ చెప్పిస్తానని చెప్పాడన్నారు. పి.గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయానికి తీసుకువచ్చి క్షమాపణ చెప్పిస్తాను అంటే, వద్దని వారించానని, రోడ్డుమీద ప్రయాణించినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని అతనికి చెప్పానని ఎమ్మెల్యే తెలిపారు. ఇది జరిగిన రెండు రోజులకి వైసిపిలోని కొంతమంది దండోరా నాయకులు అసత్య ప్రసారం చేస్తూ ఆటో డ్రైవర్ని నేను మందలించినట్లు, బెదిరించినట్లు, దూషించినట్లు సోషల్ మీడియాలో ఆరోపిస్తున్నారన్నారు.కులం పేరు పెట్టి దూషిస్తున్నానని సోషల్ మీడియాలో పోస్టు పెడుతున్నారన్నారు. కులం రంగు పులిమి అబద్దాలను నిజం చేయాలని వైసిపిలోని కొంతమంది దండోరా నాయకులు ప్రయత్నిస్తున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. వైసీపీలోని కొంతమంది దండోరా నాయకులు తనపై సోషల్ మీడియాలో చేస్తున్న అసత్య ప్రసారానికి ఇది ఖండన కాదని, జరిగిన విషయం యదార్ధంగా నియోజకవర్గ ప్రజలకు తెలియాలనే తన ఉద్దేశ్యమన్నారు.


## శ్రీ బాలబాలాజీ స్వామి వారి ఆలయం మూసివేత



**మామిడికుదురు,సెప్టెంబర్ 07,( ప్రభాతవార్త )**

సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా అప్పనపల్లి శ్రీ బాలబాలాజీ స్వామి వారి ఆలయాన్ని ఆదివారం మహా నైవేద్యం నివేదన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంటకు మూసివేశారు.ఆలయ అర్చక స్వాములు, ఉద్యోగులు ఆలయ ప్రధాన ద్వారాలకు తాళాలు వేశారు. సోమవారం ఉదయం సంప్రోక్షణ తదితర కార్యక్రమాల అనంతరం స్వామి వారి ఆలయంలో దర్శనాలు యధావిధిగా జరుగుతాయని ఈఓ వి.సత్యనారాయణ తెలిపారు.

## జిల్లాలో ప్రశాంతంగా ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలు : డీఆర్వో వెంకటరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

ఆదివారం కాకినాడ జిల్లాలో నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ ఆఫీసర్ల పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి, పరీక్షలు కన్వీనర్ జె.వెంకటరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఫారెస్ట్ రిక్రూట్మెంట్ పరీక్షలకు కాకినాడ జిల్లా వ్యాప్తంగా 26 కేంద్రాల్లో 18 వేల మంది అభ్యర్థుల కు గాను 15,153 మంది అభ్యర్థులు హాజర య్యారన్నారు. ఆదివారం ఉదయం పూట జరిగిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ల పరీక్షలకు 15,447 మంది అభ్యర్థులకు 13,330 మంది హాజరయ్యారని ఆయన తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పరీక్షకు 2283 మంది అభ్యర్థులకు గాను 1823 మంది హాజరయ్యారని డీఆర్వో వెంకటరావు తెలిపారు.

# రైతులకు బాసటగా నిలుద్దాం : వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు

**ప్రత్తిపాడు , సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త ) :**

రాష్ట్రంలో రైతులకు బాసటగా నిలిచేందుకు వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో ఈ నెల 9వ తేదీ పెద్దాపురంలో ఆర్డిఓ కార్యాలయం వద్ద నిర్వహించే అన్నదాత పోరు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి కోఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు విమర్శించారు. ఆదివారం కిర్లంపూడి లో మాజీమంత్రి ముద్రగడ పద్మనాభం నివాసంలో ఈ నెల 9వ తేదీన జరిగే అన్నదాత పోరు యాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నదాత పోరు పోస్టర్లను వైసిపి నాయకులు ఆధ్వర్యంలో గిరిబాబు ఆవిష్కరించారు. గిరిబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలు కారణంగా యూరియా కొరత నెలకొని రైతులు ఇబ్బంది పడుతున్నారన్నారు. రైతుల బలహీనతను ఆసరాగా చేసుకుని కాంప్లెక్స్ ఎరువులు కొంటేనే బస్తా యూరియా ఇస్తామంటూ నిబంధన పెట్టడం దుర్మార్గమన్నారు. రైతు సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తున్న ప్రతిపక్ష



వైఎస్ఆర్సిపి నేతలపై చంద్రబాబు విచిత్రంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గంలో యూరియా కొరత ఉన్నప్పటికీ అధికారులు యూరియా అందుబాటులో ఉందని ఎక్కడా కొరత లేదని అధికారులు చే కూటమి ప్రభుత్వం చెప్పించడం సిగ్గుచేటు అన్నారు. ఈనెల తొమ్మిదో తేదీ పెద్దాపురం ఆర్డీవో కార్యాలయం దగ్గర జరిగే అన్నదాత పోరు యాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు పార్టీ శ్రేణులు కదిలి రావాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమ ంలో గౌతు స్వామి, మాజీ ఎమ్మెల్సీ అంగూరి లక్ష్మీ శివకుమారి, గొల్లు దివానం, శిడగం వెంకటేశ్వరరావు, కాకి నాని, రామిశెట్టి నాని, నరాల శ్రీను, గొల్లపల్లి కాశి తదితరులు పాల్గొన్నారు.

# 'సర్వేపల్లి రాధాకృష్ణ ఇన్స్పిరేషనల్ అవార్డు'అందుకున్న హనుమంతరావు



**అంబాజీపేట ,సెప్టెంబర్ 07 , ( ప్రభాతవార్త )**

విద్యారంగంలో తన ప్రణాళికాబద్ధమైన కృషితో రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న బీర హనుమంతరావు సర్వేపల్లి రాధాకృష్ణ ఇన్స్పిరేషనల్ అవార్డును అందుకున్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా రాజమహేంద్రవరం ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యా సేవలలో విశిష్ట ప్రతిభ కనబరిచిన ముమ్మిడివరం బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్, డిస్ట్రిక్ట్ కామన్ ఎగ్జామినేషన్ బోర్డు సెక్రటరీ బీర హనుమంతరావు రాష్ట్రస్థాయి అత్యుత్తమ పురస్కారం 'సర్వేపల్లి రాధాకృష్ణ ఇన్స్పిరేషనల్ అవార్డు' అందుకోవడం అభినందనీయమని పలువురు అన్నారు. పాన్ ఇండియన్ సోషల్ కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూర్వపు జడ్పీ సీఈఓ సత్యనారాయణ, మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్, బొర్రా గోపి మూర్తిల చేతుల మీదుగా హనుమంత రావుకు అవార్డు ప్రధానం జరిగింది.స్పోర్ట్స్, సైన్స్ రంగాల్లో విద్యార్థులను ప్రోత్సహించడమే కాకుండా, పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రస్థాయిలో రెండవ స్థానం సాధించడంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాకు చక్కని సారథ్యం వహించి విలువైన స్థానాన్ని కల్పించారన్నారు. ఆయన పని చేసిన పాఠశాలల్లో ఔట్ ఆఫ్ స్కూల్ చిల్డ్రన్ లేరు అనే గణాంకం ఆయన విద్యా సేవలకు నిదర్శనమన్నారు. రాష్ట్రస్థాయి పలు అవార్డులు అందుకున్న హనుమంతరావు ఈసారి రాష్ట్రస్థాయి అత్యుత్తమ పురస్కారంను అందుకోవడం ద్వారా తన సేవలకు మరో ప్రత్యేకత, గుర్తింపును పొందారన్నారు. రాష్ట్రస్థాయి అత్యుత్తమ అవార్డు పొందిన హనుమంతరావును అమలాపురం, పి.గన్నవరం ఎమ్మెల్యేలు అయితాబత్తుల ఆనందరావు,గిడ్డి సత్యనారాయణ, డీఈఓ షేక్ సలీం భాషా, అసోసియేషన్ ప్రకాష్ గణేశ్వరరావు, డీఎస్వో సుబ్రహ్మణం, ఏపీసీ మమ్మీ, సెక్టోరియల్ అధికారులు, ఉపాధ్యాయులు అభినందించారు.

